



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

మంగళవారం 28 అక్టోబర్ 2025 - పేజీలు 8


# సోషల్ వెల్ఫేర్‌లో.. మాయాజాలం..!

దరఖాస్తుదారుడికి కూడా నెలలు, సంవత్సరాలు గడిచిన సమాధానం ఇవ్వరు

ఎందుకు ఇంత గోప్యం.. ఏం జరుగుతున్నది




**గుంటూరు ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పేద విద్యార్థులకు విద్యను, పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు ఈ డిపార్ట్ మెంట్ నుండి రూ. 13.60 కోట్ల ఖర్చుచేస్తున్నారు. ఏ ప్రభుత్వ శాఖ అయినా ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలి. ప్రతి విషయం పారదర్శకంగా ఉండాలని సమాచార హక్కు చట్టం-2005 చెబుతుంది కానీ ఇందుకు ఈ శాఖ విరుద్ధం. ఎందుకంటే అంత గోప్యంగా ఈ శాఖలో జరుగుతుంది. ఎందుకంటే వీరి తప్పొప్పులు ప్రజలకు తెలిసిపోతాయని ఒక్క సమాచార హక్కు దరఖాస్తుదారుడికి కూడా నెలలు, సంవత్సరాలు గడిచిన సమాధానం ఇవ్వరు. ఎందుకు ఇంత గోప్యం ఏం జరుగుతున్నది ఈ డబ్బు వ్యవహారం. 2019 లో, 2024 లో ప్రభుత్వం కొన్ని కోచింగ్ సెంటర్లు ద్వారా డీఎస్సీ కోచింగ్

2 లో

అమరావతి రాజధాని రైతులు నష్టపోవడానికి

# సిద్ధంగా లేరు

జె.కె. ఆర్. ఆధ్వర్యంలో 120వ రోజుకు చేరిన రిలే నిరసన దీక్ష

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** తాడికొండ నియోజకవర్గం పరిధిలోని నిడుముక్కల గ్రామంలో జెకెఆర్ ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్ష 120వ రోజుకు చేరింద. ఈ సందర్భంగా జెకెఆర్ మాట్లాడుతూ భూ సమీకరణ పేరిట అమరావతి రాజధాని రైతులను నమ్మించి, మభ్యపెట్టి లేనిపోని ఆశలు కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి

వివరాలు 2లో...



వివరాలు 2లో...


మైనారిటీల అభ్యున్నతికి

# రోడ్ మ్యాప్

సంక్షేమ, అభివృద్ధి ఫలాల అమలుకు త్వరలో నూతన కమిటీ

అర్హులైన మైనారిటీలందరికీ విరివిగా రుణాలు

అసెంబ్లీ మైనారిటీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్




ఆంధ్రప్రదేశ్‌లో పరిపాలనా సౌలభ్యం, ప్రజల అభివృద్ధికి దోహదపడేలా 26 జిల్లాలను 32కి పెంచే ప్రక్రియ మరో మలుపు తిరిగింది. మంత్రివర్గ ఉపసంఘం అక్టోబర్ 28 న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశమై, రాష్ట్రవ్యాప్త అర్జీలు, ప్రతిపాదనలపై చర్చించనుంది. ఈ చర్చలు తుది నివేదిక రూపొందనున్నాయి. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిసే అవకాశం ఉంది. తర్వాత ప్రజల అభ్యంతరాలు స్వీకరించి, గెజిట్ విడుదల చేస్తారు. ఈ ప్రక్రియలో పల్నాడు జిల్లాలో సమూల మార్పులు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా పెదకూరపాడు నియోజకవర్గం నూతనంగా ఏర్పడనున్న అమరావతి కొత్త జిల్లాకు వెళ్లే అవకాశం ఉంది.

# ఏపీలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ..!

అమరావతి 'అర్బన్' జిల్లాగా ఏర్పాటు

పల్నాడు సరిహద్దులు మారే అవకాశం

నేడు సీఎంతో మంత్రుల కమిటీ భేటీ

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య:** ఏపీలో 2014లో ఏర్పడిన 13 జిల్లాలు (కొత్త రాష్ట్ర ఏర్పాటు తర్వాత) 2022లో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేత 26కి పెరిగాయి. ఈ పునర్విభజనలు హేతుబద్ధత లేకపోవడం, ప్రజాభిప్రాయాన్ని పరిగణించకపోవడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజా టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఈ విషయాన్ని తీసుకుని, భౌగోళిక సమతుల్యత, జనాభా ప్రాపర్షన్, చారిత్రక-సాంస్కృతిక ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని పునర్వ్యవస్థీకరణకు దూకుతోంది.

ఆగస్టు 13న ఏర్పడిన మంత్రుల కమిటీ (రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో) మూడు నెలల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కమిటీలో హెూం మంత్రి వంగలపూడి అనిత, రోడ్లు-భవనాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, నీటిపారుదల మంత్రి నిమ్మల రామానాయుడు, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్, మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ ఉన్నారు.

### ప్రభుత్వం లక్ష్యం స్పష్టం

జిల్లా కేంద్రాలకు ప్రజల యాక్సెస్ సులభతరం చేయడం, సామాజిక-ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా సరిహద్దులు, పేర్ల మార్పులు చేపట్టడం. రాష్ట్రవ్యాప్తంగా అర్జీలు, సూచనలు స్వీకరించేందుకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సీసీఎల్ఏకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు తమ అభిప్రాయాలను సంబంధిత శాఖలకు పంపవచ్చు. ఈ ప్రక్రియ శాస్త్రీయంగా, పారదర్శకంగా జరగాలని ప్రభుత్వ నిర్ణయం.

### కొత్త జిల్లాల ప్రతిపాదనలు

ప్రస్తుత 26 జిల్లాలను 32కి పెంచేందుకు కీలక ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ముఖ్యంగా రాజధాని అమరావతిని 'అర్బన్ జిల్లా'గా ఏర్పాటు చేయాలని డిమాండ్ బలంగా ఉంది. ఇందులో పెదకూరపాడు, తాడికొండ, మంగళగిరి, జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలు చేరనున్నాయి. ఇవి ప్రస్తుతం గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్

2 లో

## అమరావతి రాజధాని రైతులు
# నష్టపోవడానికి సిద్ధంగా లేరు




మొదటి పేజీ తరువాయి

చంద్రబాబునాయుడు కు 40 సంవత్సరాల నుంచి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఏనాడూ ఆయన ప్రజలకు మ%శీ%చి చేసింది లేదని దుయ్యబట్టారు. అప్పనంగా రైతుల భూములు ఆక్రమించి ఆన్లైన్లో రియల్ ఎస్టేట్ పేరిట వ్యాపారం చేయడం సమంజసం కాదని ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు మండిపడ్డారు. ల్యాండ్ పూలింగ్ పేరిట వారు ఇచ్చే ఎకరం భూమిలోనే పావు ఎకరం (25 సెంట్లు) భూమి అభివృద్ధి చేసి తిరిగి ఇస్తానని పదేళ్ల క్రితం తీసుకున్న భూములు నేటికీ అభివృద్ధి చేయకపోవడం ఆయన మోసపూరిత విధానాలకు నిదర్శనం అన్నారు.భూ సమీకరణ కోసం రైతుల అందజేసిన భూమిలో రైతులకు కేటాయించిన 26 సెంట్లు మినహాయించి మిగిలిన 76 సెంట్లు భూమిని ప్రభుత్వం చేజిక్కించుకొని అభివృద్ధి పేరిట పలు వ్యాపార సంస్థలకు కట్టబెట్టిన నేటికీ అనుకున్న లక్ష్యాలు నెరవేర్చలేదని ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు మోసపూరిత వాగ్దానాలు కట్టబెట్టి మొదటి విడతలో ల్యాండ్ పోలింగ్ పేరిట తీసుకున్న భూములను వెనక్కి ఇవ్వాలని మీడియా సమావేశం ద్వారా ఏర్పాటు చేసి ఎవరెవరికి కట్టబెట్టారు లెక్క తేల్చి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రెండవ ల్యాండ్ పూలింగ్ లో రైతుల వద్ద నుండి భూములు తీసుకోవాలనే ఆలోచనలను విరమించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి విజ్ఞప్తి చేశారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ పులింగ్ పేరిట రైతులు భూములు కోల్పోవడా నికి సిద్ధంగా లేరని జేకే ఆర్ స్పష్టం చేశారు. గతంలో కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పు డు ఐదు సంవత్సరాలు రాష్ట్ర ప్రజలకు ఆయన చేసింది ఏమీలేదన్నారు. అధికారంలో ఉన్న జగన్మోహ న్ రెడ్డి మూడు రాజధానులు పేర్లు చెప్పి ప్రజలను మోసం చేశారని, ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రజలు, రైతుల గురించి ఆలోచించే పార్టీ లేదన్నారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన తప్పును తెలుసుకొనిసరిదిద్దుకుంటే మంచిదని హితవు పలికారు. ప్రభుత్వం తలపెట్టిన ల్యాండ్ పూలింగ్ విధానాలను వ్యతిరేకంగా తాడికొండ మండలంలోని నిడుముక్కల గ్రామంలో ప్రారంభించిన రిలే నిరసన దీక్షలు 120వ రోజుకు చేరుకున్నట్లుగా ఆయన తెలిపారు. రాజధాని రైతులు రిలే నిరసన దీక్షకు మద్దతు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజధానికి అమరావతి అని పేరు పెట్టినందుకు అమరావతిలో ఉన్న పరమశివుడు మూడో కన్ను తెరిచి చూడగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు మూడు రాజధానులు అని మభ్యపెట్టినందుకు ఆ పరమశివుడి క్రోధానికి గురై 11 నెంబర్ల వద్ద ఆగిపోయారు అని తెలియజేశారు. ఇదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ పుల్లింగ్ పేరుతో రైతులను మోసం చేస్తే ఆ పరమశివుడి ఆగ్రహానికి గురి కావడం తథ్యం అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రెండు వర్గాలు మాత్రమే ముఖ్యమంత్రి పదవులు పొందుతున్నారని కుటుంబ పాలనలు సాగుతుందన్నారు. జే కే ఆర్ కు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘం ఐక్యవేదిక అధ్యక్షులు పాత పాటి అంజిబాబు ఆయన చేపట్టిన రిలే నిరసన దీక్షకు మద్దతు తెలిపారు. జెకెఆర్ దీక్షకు పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు , కార్యకర్తలు మద్దతు తెలుపుతున్నారు.

## సోషల్ వెల్ఫేర్‌లో
# మాయాజాలం..!

మొదటి పేజీ తరువాయి


సమాచారం కోసం దరఖాస్తు
తే. 24.06.2025
PIO, Office of Director of Social Welfare, Tadepalli, Amaravathi.
Guntur Dist.. 522
సమాచారం కోసం విన్నపం
M. RAJA REDDY

ఇవ్వడానికి కొన్ని నిబంధనల పెట్టీ అప్లికేషన్లు స్వీకరించింది కానీ ఈ శాఖ అధికారులు ఈ రెండు డీఎస్సీ కోచింగ్ ల విషయం లో నిబంధనలు గాలికి వదలి కోచింగ్ సెంటర్లు తో కుమ్మక్కు అయ్యి నీకిది నాకిది అనే ధోరణిలో ప్రోగ్రామ్ లు పూర్తి చేశారు డబ్బు కూడా పంచుకున్నారు. ప్రభుత్వం కూడా 2 డీఎస్సీలను పూర్తి చేసినది. కానీ కోచింగ్ సెంటర్లు ఇప్పడి ఈ డబ్బుకు జీఎస్టీ కూడా కట్టలేదు. ఈ సమాచారం ఎందుకు సోషల్ వెల్ఫేర్ వారు ఇవ్వరు ఏం జరుగుతున్నది. వీరిపై చర్యలు తీసుకునే వారు లేరా వీరి ఆగడాలకు అడ్డు అదుపు లేదా ? ఎందుకు ఇన్ని రోజులు అయినా సమాచారం ఇవ్వడం లేదని కోర్సు డైరెక్టర్ మధుసూదన్ రావు గారిని చాలా సార్లు సంప్రదించిన నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ మరి అప్పై చేసుకోండి. మాకు ఇవ్వాలనిపిస్తే ఇస్తాం లేకుంటే లేదని తెగేసి చెప్తున్నారు.

## ఏపీలో జిల్లాల
# పునర్వ్యవస్థీకరణ

మొదటి పేజీ తరువాయి

జిల్లాల్లో ఉన్నాయి. ఈ మార్పుతో అమరావతి ప్రత్యేక రాజధాని సిటీగా మారి, పరిపాలనా సౌకర్యాలు మెరుగుపడతాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అలాగే మార్కాపురం జిల్లా ఏర్పాటుకు మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి, దర్శి నియోజకవర్గాలు ప్రతిపాదించబడ్డాయి. ఇవి ప్రకాశం జిల్లాలో ఉన్నప్పటికీ, విభజన పల్నాడు సరిహద్దులపై పరోక్ష ప్రభావం చూపవచ్చు. అదనంగా, అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను మళ్లీ ప్రకాశం జిల్లాలో కలపాలని డిమాండ్ ఉంది. ఈ ప్రతిపాదనలు సెప్టెంబర్ 12 నాటికే మంత్రుల కమిటీకి అందాయి. రంపచోడవరం వంటి ఇతర ప్రాంతాల్లో కూడా కొత్త జిల్లాలు పరిగణనలో ఉన్నాయి. ప్రభుత్వం 2025 డిసెంబర్ 31లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది, 2026 రిపబ్లిక్ డే (జనవరి 26) నుంచి అమలు చేయాలనేది ప్రభుత్వ నిర్ణయం గా ఉంది.

### పల్నాడు జిల్లా సమూల మార్పులు, స్థానికుల ఆందోళనలు

నరసరావుపేట కేంద్రంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు (నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, గురజాల, మాచర్ల, వినుకొండ, పెదకూరపాడు) కలిగిన పల్నాడు 2022 విభజనలో ఏర్పడింది. తాజా ప్రతిపాదనల ప్రకారం, పెదకూరపాడు అమరావతి జిల్లాకు వెళ్లడంతో పల్నాడు ఆరు నియోజకవర్గాలతో మిగిలే అవకాశం. మార్కాపురం జిల్లా ఏర్పాటు వల్ల సమీప మండలాల సరిహద్దులు మారవచ్చు. ఈ మార్పులు పరిపాలనా సౌలభ్యాన్ని పెంచుతాయని అధికారులు చెబుతున్నారు, కానీ స్థానికుల్లో గందరగోళం, రాజకీయ డైనమిక్స్ మారే భయం ఉంది. "నియోజకవర్గాల విలీనం స్థానిక అభివృద్ధి ప్రణాళికలను ప్రభావితం చేస్తుంది" అంటూ నిపుణులు హెచ్చరిస్తున్నారు. మంత్రుల కమిటీ ప్రజల సూచనలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉంది. ఇది కీలకంగా ఉంది.

### తుది నిర్ణయం

కమిటీ ఒక నెలలో నివేదిక సమర్పించనుంది. డిసెంబర్ నాటికి తుది నిర్ణయాలు వెలుగొంటాయని, సంక్రాంతి (జనవరి 2026) నాటికి కొత్త జిల్లాలు అమలులోకి వస్తాయని సమాచారం. ఈ ప్రక్రియ పరిపాలనా సామర్థ్యాన్ని పెంచి, ప్రజల సౌలభ్యాన్ని మెరుగుపరుస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అయితే, ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా పరిగణించకపోతే వివాదాలు తలెత్తే అవకాశం ఉంది. మంగళవారం సమావేశం ఈ ప్రక్రియకు కొత్త దిశ చూపిస్తుందని ఆశలు ఉన్నాయి.




# ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం

**గురజాలమేజర్ న్యూస్:** గురజాల పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో ఈరోజు "చేయూత" అనే సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ అభిమాని చర్లగుడిపాడు గ్రామానికి చెందిన కావూరి రామారావు సహకారంతో 17 నెలలుగా కొనసాగుతుంది. ఆ పరమశివునికి ఎంతో ప్రీతికరమైన కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 17వ నెలకు సంబంధించిన 1 క్వింటా బియ్యం, పండ్లు అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావూరి రామారావు, ప్రతినిధిగా గూడూరు జానకిరామ్, ఆశ్రమ నిర్వాహకుడు చింతకాయల యేసయ్య కుమార్తె అని గ్రేస్ పాల్గొన్నారు



# మైనారిటీల అభ్యున్నతికి రోడ్ మ్యాప్

- సంక్షేమ, అభివృద్ధి ఫలాల అమలుకు త్వరలో నూతన కమిటీ
- అర్హులైన మైనారిటీలందరికీ విరివిగా రుణాలు
- అసెంబ్లీ మైనారిటీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్

మొదటి పేజీ తరువాయి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** కూటమి ప్రభుత్వంలో మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని, సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో దీని కోసం రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక అసెంబ్లీలో మైనారిటీ శాఖ, లీడ్ బ్యాంక్ అధికారులతో నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మైనారిటీలకు అమలవుతున్న సంక్షేమ ఫలాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. మైనారిటీలకు అందాల్సిన పథకాల అమలకు త్వరలో అధికారులతో నూతన కమిటీని ఏర్పాటు చేయబోతున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇమామ్ లు, మౌజన్లకు గౌరవ వేతనం నిధులు అందించామని తెలిపారు. రాష్ట్రంలో ఎంత మంది ఇమామ్ లు, మౌజన్లు ఉన్నారని, వీరి అర్హతకు ప్రామాణికమేమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో మైనారిటీ జూనియర్, డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులు, లెక్చరర్ల సంఖ్యపై ఆరా తీశారు. ఎక్కడెక్కడ సిబ్బంది అవసరమో గుర్తించి వివరాలు అందజేయాలని సూచించారు. 2014-19 మధ్య కాలంలో మైనారిటీలకు ఎంత వరకు రుణాలిచ్చారు ? ఆ తర్వాత ఎంత మంజూరు చేశారో నివేదిక సమర్పించాలని లీడ్ బ్యాంక్ అధికారులను కోరారు. మైనారిటీలకు విరివిగా రుణాలివ్వాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. అనంతరం బీఆర్ అంబేద్కర్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ స్కీమ్ కు 2014-19 మధ్య కేటాయించిన నిధులు, అనంతరం మంజూరైన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలో మైనారిటీలకు అమలవుతున్న పథకాలు వివరాలు ఇవ్వాలన్నారు. కేంద్ర నుంచి మైనారిటీలకు వచ్చే పథకాలపై ఆరా తీస్తూనే.. ఆయా పథకాలను రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న విధానంపై ఆరా తీశారు. సీడ్ యాప్ ద్వారా నమోదైన నిరుద్యోగుల్లో ఎంత మందికి ఇప్పటి వరకు శిక్షణ కల్పించిన వివరాలు తెలియజేయాలన్నారు. వక్ఫ్ బోర్డు సమస్యలతోపాటు మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందించిన రుణాలపై నివేదిక ఇవ్వాలని సూచించారు. బీసీ -ఈల సర్టిఫికెట్ల జారీలో అర్హతకు ఎలాంటి ప్రమాణాలు పాటిస్తున్నారో తెలియజేయాలన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మైనారిటీల సంఖ్య ఎంత ఉంది ?రాష్ట్రంలో ఇప్పటి వరకు మైనారిటీలకు ఎంత ఖర్చు చేశారు ? అనే విషయాలపై ఆరా తీశారు. హజ్ యాత్రికులకు అర్హత, అకామిడేషన్ వంటి వివరాలు సమర్పించాలని కోరారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్



తెనాలి, మేజర్ న్యూస్ : తెనాలి డివిజన్ లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహాతో కలిసి సోమవారం పర్యటించారు. తెనాలి మండలం కొలకలూరులో బకింగ్ హాం కాలువ, నందివెలుగు గ్రామంలో నిజాంపట్నం కాలువ, తూర్పు – పశ్చిమ కాలువలు పరిశీలించారు. తెనాలి మున్సిపల్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియో కాన్ఫెరన్స్ లో ఆమె సబ్ కలెక్టర్ సంజనా సింహ తో కలిసి పాల్గొన్నారు. కొల్లిపర మండలం అత్తోట కూడలి వద్ద పంట పొలాల కాలువను, వల్లభాపురం వద్ద కాలువను పరిశీలించారు. వర్షాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. పంట కాలువలు నిర్వహణకు అవసరమగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అత్తోట కూడలి వద్ద పంట పొలాల కాలువను పలువురు ఆక్రమించడం వలన నీటి పారుదల సక్రమంగా జరగక అధిక వర్షాలు సమయంలో పంట పొలాలపైకి నీరు పారుతుందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వల్లభాపురం వద్ద కాలువ నుండి పంటల మునకు నివారించుటకు ఎత్తిపోతల పథకం నిర్మించడం శ్రేయస్కరం అని అచ్చటి రైతులు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె. తులసి, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.ఎన్.కిరణ్ కుమార్, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



తెనాలి, మేజర్ న్యూస్ : తుఫాను నేపథ్యంలో మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమీషనర్ అప్పలనాయుడు ఆదేశించారు. సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి మురుగు కాల్వలను పరిశీలించారు. కాల్వల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తితే టోల్ ఫ్రీ 18004256468 నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు. ఈదురు గాలులు బలంగా వీచే అవకాశం ఉన్నందున విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలకు మున్సిపల్, విద్యుత్ శాఖల సమన్వయంతో తొలగించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఫ్లెక్సీ ల తొలగింపు ప్రక్రియను సోమవారం కొనసాగించారు. ప్రజారోగ్య శాఖ అధికారులు పారిశుధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టారు. తుఫాను నేపథ్యంలో విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉందని డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ తెలిపారు. ఈదురు గాలులకు విద్యుత్ తీగలు తెగిపడే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెనాలి డివిజన్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. 9440817535 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

# దైద శ్రీ అమరలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**గురజాల మేజర్ న్యూస్:** పవిత్ర పుణ్యప్రదమైన కార్తీక మాసంలో కార్తీక సోమవారం సందర్భముగా గురజాల మండలంలోని శ్రీ దైద అమరలింగేశ్వర స్వామి దేవాలయములో తెల్లవారుజాము నుండి భక్తులు బారులు తీరారు. దైదబిలంలో భక్తులు పవిత్ర కృష్ణానదిలో స్థానాలు చేసి బిలములో గల స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవాలయం కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు.

## ఆంజనేయ స్వామి గుడిలో తవ్వకాలు: కేసు నమోదు



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని పాత గోవిందపురం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు జరపడం జరిగిందని ఎస్సై తిరుపతిరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సుమారు సాయంత్రం 7 గంటలకు పులిచింతల ముంపుకు గురైన పాత గోవిందాపురం గ్రామం లో ఉన్న ఆంజనేయస్వామి గుడి వద్ద కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తవ్వకాలు జరపడానికి ప్రయత్నించుచుండగా అప్పుడే కొత్త గోవింద పురం నకు చెందిన వ్యక్తి అక్కడికి రాగా వారు కొన్ని వస్తువులను వదిలి వెళ్లిపోవడం జరిగింది దీనిపై ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. ఎలాంటి వస్తువులు పోవడం జరగలేదు. ప్రయత్నించిన విషయం పై దర్యాప్తు చేసి నిందితులను తప్పనిసరిగా పట్టుకోవడం జరుగుతుంది అని ఎస్సై తిరుపతిరావు తెలిపారు.

# తెనాలిలో తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు శాఖ ఏర్పాటు

**ప్రారంభించిన తెనాలి డబుల్ హార్స్ అధినేత శ్యామ్ ప్రసాద్**

**తెనాలి, మేజర్ న్యూస్ :** తమిళనాడు మర్కంటైల్ బ్యాంకు లిమిటెడ్ తెనాలి శాఖను తెనాలి డబుల్ హార్స్ అధినేత మునగాల శ్యామ్ ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. స్థానిక కొత్తపేటలో బ్యాంకు కార్యకలాపాలు ప్రారంభించారు. కార్యక్రమానికి డాక్టర్ తాడిబోయిన అనూష జ్యోతిప్రజ్వలన చేశారు. కరెన్సీ చెస్ట్ ను తిరుమల కాటన్ ప్రయివేట్ లిమిటెడ్ అధినేత పట్టాభిరామమ కోటేశ్వరరావు ప్రారంభించారు. కరెన్సీ వాల్టు నందు తాడిబోయిన అవినాష్ నగదు నింపారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ తమిళనాడులోని తుత్తుకుడి పట్టణంలో 1921 లో బ్యాంకు ప్రారంభించినట్లు తెలిపారు. తెనాలిలో తమ బ్యాంకు 598 వ శాఖను నూతనంగా ప్రారంభించిందన్నారు. గత ఏడాది సెప్టెంబర్ త్రైమాసికానికి బ్యాంకు రూ. 1 లక్ష కోట్ల వార్షిక టర్నోవర్ అందుకోవడం జరిగిందన్నారు. బ్యాంకు సేవలు దేశమంతటా విస్తరించి ఉన్నాయని, అన్ని రకాల సేవలు తమ బ్యాంకు అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పలువురు పుర ప్రముఖులు, బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# గురజాల వాసికి అబ్దుల్ కలాం అవార్డు

గురజాల మేజర్ న్యూస్ : గురజాలకు చెందిన గంట కిషోర్ కి ప్రతిష్టాత్మక అబ్దుల్ కలాం జాతీయ అవార్డు 2005 లభించింది గురజాలలోని ఓ ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో విద్యారంగంలో ఆయన చేసిన అంకిత బావ సేవకు గుర్తింపుగా ఈ అవార్డు వరించింది దేశవ్యాప్తంగా ప్రతిభవంతులు వంతులకు ప్రతి ఏటా ఈ అవార్డును ప్రధానం చేస్తారు, గుంటూరులో ఆదివారం టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ వహీద్ హుస్సేన్ చేతులమీదుగా కిషోర్ కుమార్ ఈ అవార్డును అందుకున్నారు

# ఘనంగా చర్చి వార్షికోత్సవ వేడుకలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక శారదా కాలనీలోని రిడెంప్షన్ చర్చివార్షికోత్సవ వేడుకల సోమవారం ఘనంగా నిర్వహించారు. కాలనీలోని 2 వ లైన్ లో ఉన్న చర్చి 42వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు నజీర్ అహ్మద్, గల్లా మాధవి లు పాల్గొన్నారు. క్రైస్తవ విశ్వాసులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ భయ భక్తులతో, విశ్వాసముతో దేవుని ఆరాధించు వారిని దేవుడు ఆశీర్వదిస్తారని అన్నారు. క్రైస్తవ విశ్వాసులు బైబిల్ ధ్యానిస్తూ, ప్రార్థన ద్వారా ఆధ్యాత్మికతను బలపరుచుకోవాలన్నారు. ప్రేమ విశ్వాసం సోదర భావంతో కలిసి మెలిసి సమాజాభివృద్ధిలో పాలుపంచుకుని భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. దైవజనులు విల్సన్ మాట్లాడుతూ దేవునిపై విశ్వాసంతో ఆరాధన చేయు వారికి పరిశుద్ధ ఆశీర్వాదాలు అందుతాయని, దేవునిపై విశ్వాసంతో క్రైస్తవ విశ్వాసులు విరాజిల్లాలని విశ్వాసులకు వాక్య సందేశం అందించారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ను విశ్వసించిన వారి జీవితాలు ఎలా ఉండబోతున్నాయి అనే అంశంపై వర్తమానం అందించారు. నీతి వర్షం, దీవెన వర్షం, ఆత్మ వర్షం కురిసినప్పుడు ప్రజల జీవితాలు వర్ధిల్లుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎస్పీ, పి టి ఓ డిజిపి ఆఫీస్ ఎంఎస్ఎస్ అశోక్ బాబు, పాస్టర్ మంగాచార్యులు, చుక్క యేసురత్నం, టిడిపి నాయకులు విజయ్ కిరణ్, పాస్టర్లు ఏసు పాదం, స్టాలిన్ విల్సన్, జాన్ విల్సన్, సేవకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, సంఘ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రూ. 92 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు

తెనాలి, మేజర్ న్యూస్ : పట్టణంలోని గంగానమ్మపేట లో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక సోమవారం శంకుస్థాపన చేశారు. రూ. 92 లక్షల అంచనాలతో 35,36,37 వార్డులల్లో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు హరే రామ్, బ్రహ్మేశ్వరరావు, రామ్ నరేష్, డీఈ ఆవుల శ్రీనివాస్, ఏఈ రాజు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన కాకాని శివాలయం

## మొదటి సోమవారము పోటెత్తిన భక్తజన సందోహం




**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్మెన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. వాతావరణము ప్రతికూలత దృష్ట్యా ఉదయం గం.8.00 నుండి మూల విరాట్‌కు అభిషేకములను నిలుపుదల చేసి భక్తుల దర్శనమునకు తర్విితగతిన పూర్తి అగుటకు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ స్వయముగా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.
క్యూ ల్కెనులు ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూల్కెనులు నడిపారు. కార్తీకమాస మొదటి సోమవారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ శానిటేషన్ విషయమ్కె ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించారు. అన్నప్రసాదము భక్తులు అధిక సంఖ్యలో స్వీకరించినారు. క్యూల్కెనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. ఆలయ ప్రాంగణములో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. పోలీసు, ఫైర్, వైద్య, పంచాయితీ తదితర శాఖలు సేవలు అందించారు. పెదకాకాని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరు నారాయణస్వామి శాంతి భద్రతలను స్వయముగా పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సోమవారము వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాద విక్రయము ద్వారా రూ.7,00,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. సోమవారము శ్రీ స్వామి వారిని దర్శించుకున్న వారిలో హైకోర్టు



న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత, గుంటూరు జిల్లా 1వ అదనపు కోర్టు న్యాయమూర్తి మీసాల రాజేశ్వరి, లేబర్ డిపార్టుమెంట్ జాయింట్ కమీషనరు, లేబర్ డిపార్టుమెంట్ డిప్యూటీ కమీషనరు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధశాఖల అధికారులు తదితరులు దర్శించుకున్నవారిలో ఉన్నారు. కార్తీకమాస పర్వదినముల నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకొని ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసుకొని శ్రీస్వామికి అభిషేకములు జరిపించుకొనవలసినదిగా దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.



## భక్తులతో కిక్కిరిసిన శైవక్షేత్రాలు

**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలం లోని నర్సింగపాడు గ్రామంలో శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం నందు వైభవంగా ప్రారంభమైన కార్తీకమాసం మొదటి సోమవారం పూజలు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మవరపు పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఈ దేవాలయం నందు స్వామి,అమ్మవార్లు స్వయంభువుగా వెలిశారు. అందుకే ఈ క్షేత్రానికి అంత ప్రాధాన్యత కలిగినదని తెలిపారు. కార్తీక సోమవారం సందర్భంగా తెల్లవారుజామున నాలుగు గంటలకే దేవాలయం తెరవబడినది. భక్తులకు అన్ని సౌకర్యాలు నిర్వహించడం జరిగినది. నర్సింగ్ పాడు గ్రామంలోని మహిళా భక్తులు ఈ ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరచుటకై 30 మంది పైగా మహిళా భక్తులు పాల్గొన్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు కోనేటిలో స్నానం చేసి దీపారాధనలు చేసి పొంగళ్ళు పొంగించుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి రుద్రాభిషేకం కుంకుమపూజలు జరుగుతాయని తెలిపారు

## అనధికారక బస్సులపై కేసు నమోదు

**నరసరావుపేట మేజర్ న్యూస్:** రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలమేరకు కాంటాక్ట్యారేజీ ,బస్సులపై స్పెషల్ డ్రైవ్ నీర్వహించడంజరిగినది అని పల్నాడు జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవరావు తెలిపారు. తనిఖీలలో సుమారు 17 బస్సులకు కేసు నమోదు చేయడం జరిగినది. వీటిల్లో:అత్యవసర ద్వారం లేనివి-8,(అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణీకుల స్వేచ్ఛగా వెళ్ళడానికి ఆటంకం కలిగించడం) విండ్ స్క్రీన్,గ్లాస్ పగిలిపోవడం-3,వాహనం వెనుక ఎడమవైపున తోపాటు చెల్లుబాటుతో ఏఐటిపి వాహనం,ప్రదర్శించబడలేదు-3,రహదారి భద్రత ఉల్లంఘన-4,రిఫ్లెక్షన్ టేప్ లేని వాహనం-3,ప్రయాణికుల జాబితా నిర్వహించబడలేదు-1,అగ్నిమాపక యంత్రం లేకుండా -3, మాచర్లలో ఒక బస్సు సీజ్ చేయడం జరిగినది అపరాధ రుసుము రూపంగా 95,900/- రూపాయలు వసూలు చేసినాము. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని దీని వల్ల రోడ్లపై జరిగే ప్రమాదాలను నిర్మూలించవచ్చునీ సంజీవరావు తెలిపారు. ఆయన వెంట రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## బంగారు పథకం సాధించిన హరీష్ నీ అభినందించిన ఎంఏఎం కళాశాల అధినేత

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్** :నరసరావుపేట మండలం కేసనపల్లి గ్రామం లోని ఎంఏఎం విద్యాసంస్థల అధినేత మేదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ ఆసియా యూత్ గేమ్స్ (ఏవైజీ) అని పిలువబడే ఆసియా యువజన క్రీడలు, ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఆసియా అంతటా ఉన్న అథ్లెట్లు పాల్గొనే బహుళ క్రీడా కార్యక్రమం ఈ క్రీడలను ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా నిర్వహిస్తోంది. మొదటిసారిగా సింగపూర్‌లో 2009 నిర్వహించారు బహ్రెయిన్‌లో 2025 ఆసియా యువజన క్రీడలు అక్టోబర్ 22 నుండి 31 వరకు జరిగాయి.భారత కబడ్డీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి బంగారు పథకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఆంధ్రప్రదేశ్ యువ క్రీడాకారుడు గద్దె హరిష్ ను ఎంఏఎం ధనలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజెస్ తరుపున ఎంఏఎం కళాశాల అధినేత మేదరమెట్ల రామ శేషగిరిరావు సన్మానం చేసి అభినదించారు. అనంతరం ప్రతి ఒక్క విద్యార్థి కూడా చదువులతో పాటు ఆటల పోటీల్లో కూడా ముందుకు వెళ్లాలని పుట్టిన ఊరికి చదివిన స్కూల్ కి కాలేజీ కి దేశానికి మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి విద్యార్థి కూడా కృషి చేయాలని సూచించారు.ఎంఏఎం కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య పృథ్వీరాజ్ అభినందనలు తెలియజేశారు.

## ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛంద స్వచ్ఛత సేవ

**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:** పట్టణంలోని అచ్చంపేట రోడ్డు నందుగల శ్రీ దుర్గా అన్నపూర్ణ సమేత శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానమునందు కార్తీక సోమవారం సందర్భంగా శివపార్వతుల అనుగ్రహం కోసం మహిళలు భక్తులు స్వాములు దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో స్వామికి అర్పించిన పూజ సామాగ్రిలోని పండ్లు తమలపాకులు పువ్వులు ప్రమిదలు మరియు దానం చేసిన వస్తువులను మొదలగు వాటిని శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుబ్బారావు మాట్లాడుతూ తమంతట తాము ముందుకు వచ్చిన టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ విద్యార్థులను హెల్ప్ ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తూ దేవాలయ ప్రాంగణాన్ని శుభ్రపరచడం శుద్ధి చేయడం ఎంతో సంతోషకరమని ఆధ్యాత్మిక భావజాలాన్ని యువత కలిగి ఉండటం శుభపరిణామం అని దానివలన ఆలోచన జ్ఞానము పెరగడమే కాకుండా దైవచింతన పెరుగుతుందని ప్రతి యువత సన్మార్గంలో నడుస్తూ దైవ సన్నిధిలో ఎక్కువగా గడపటానికి ప్రయత్నించాలని, ఈ కార్తీకమాస సమయంలో శివాలయములో అడుగుపెడితేనే ఎంతో పుణ్యం లభిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ రమేష్ హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.





## నేడు అన్ని పాఠశాలలకు సెలవు

### కలెక్టర్ కృత్తికా శుక్ల



**నరసరావుపేట మేజర్ న్యూస్:** ఈ నెల 28 తేదీ జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, అంగన్‌వాడీ పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 28 తేదీ సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.


# తుఫాన్ తాకిడిని ఎదుర్కొనేందుకు అప్రమత్తమైన అధికారులు





**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** తుఫాన్ తాకిడిని ఎదుర్కొనేందుకు దుగ్గిరాల లోని పల్లపు ప్రాంతాలలో అధికారులు పర్యటించారు .గ్రామంలోని చెన్నకేశవ నగర్ లోని పలుప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు .మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నీరు చేరి రోడ్లన్నీ జలమయమయ్యాయి .ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు చేస్తున్నారు. తుఫాన్ తాకిడికి రాత్రి వేళలో బయటికి రావద్దని ,ప్రజలు అత్యంత జాగ్రత్తతో ఉండాలని కోరారు .మండలంలోని చిలువూరు గ్రామం లో ఎస్టీ కాలనీ ని తాసిల్దార్ ఐ. సునీత పర్యటించి పలు సూచనలు చేశారు. పూరిగుడిసెలో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యూ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు .మండల ప్రత్యేక అధికారి టి. నరసింహారెడ్డి ,నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రసాద్, డి ఎల్ డి ఓ శ్రీదేవి, ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు, తాసిల్దార్ ఐ. సునీత, సర్పంచి బి .. ఖుషిభాయ్ ,డిప్యూటీ ఎంపీడీవో కే జే నెహ్రూ ,పంచాయతీ కార్యదర్శి కె.వివేకానంద ,ఏపీఎం సురేష్ కుమార్, పెదపాలెం పసు వైద్యాధికారి డాక్టర్ .సురేష్ ,పంచాయతీ కార్యదర్శులు ,అధికారులు రెవెన్యూ ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దుగ్గిరాల మండల గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేస్తూ. పల్లపు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను. సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యూ పంచాయతీ సిబ్బందిని తహసిల్దార్ సునీత ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదేశించారు. చెన్నకేశవ నగర్లోమురుగు కాలువలో పూడికపోయినా. మురుగు నీటిని యుద్ద ప్రాతిపదికన తీసేందుకు చర్యలు చేపట్టారు. ఏది ఏమైనా మండల గ్రామాల్లో తుఫాన్ తాకిడి లేకుండా ప్రజలను అప్రమత్తం చేసే దిశలో అధికారులు సమన్వయంతో ముందు చూపుతో అప్రమత్తంగా ఉన్నారు.

# భక్తులతో కళకళలాడిన బుగ్గమల్లేశ్వర స్వామి



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మొర్జంపాడు సమీపంలోని భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని సోమవారం తెల్లవారు జాము నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉడత శ్రీనివాసరావు ద్వారా కొత్త ఆదినారాయణ, కొత్త శ్రీనివాసరావు, సూర్య అరుణ్ కుమార్ అన్నదానం నిర్వహించారు. మాచవర ంలోని భ్రమరాంబ సమేత చె న్ను మల్లేశ్వర స్వామి దేవాలయం , పిన్నెల్లి శివాలయం లో కార్తీక మాసంలో మొదటి సోమవారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజ కార్యక్రమం లు నిర్వహించారు.భూగ్గమల్లేశ్వర స్వామి దేవాలయం ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆంజనేయ స్వామి వారిని నాగ పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ధ్వజస్తంభం వద్ద మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు దేవస్థానంలో భక్తులకు ఆలయ శాశ్వత ధర్మకర్తలు మండాది వంశీయులు, వారి ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదాలు అందజేశారు.




## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** మొంతా తుపాన్ నేపథ్యంలో నల్లమడ వాగు ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నదని పెదనందిపాడు మండల ప్రత్యేక అధికారి పి జ్ఞాన ప్రసూన అన్నారు. సోమవారం సాయంత్రం పెదనందిపాడు వద్ద నల్లమడ వాగు ఉధృతి ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రసూన మాట్లాడుతూ మొంతా తుఫాన్ వలన భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అందరూ అప్రమత్తం గా ఉండాలని సూచించారు. రెవిన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ సిబ్బంది అందరూ సిద్ధం గా ఉంటారని, ప్రజలకు ఏ అవసరం వచ్చిన ఏమర్జన్సీ నంబర్లకు ఫోన్ చేయాలని చెప్పారు. ఆమె వెంట తహసీల్దార్ హేనప్రియ, ఎంపీడీఓ స్వామి రెడ్డి, డెప్యూటీ తహసీల్దార్ షేక్ కరీముల్లా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురిసే అవకాశం: కమిషనర్ పులి శ్రీనివా సులు

**గుంటూరు మేజర్ న్యూస్:** మొంథా తుఫాన్ నేపధ్యంలో గుంటూరు నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, నగర ప్రజలు అప్రమత్తంగా ఉండి నగర పాలక సంస్థకు సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా నగర పాలక సంస్థలోని కాన్ఫరెన్సు హాల్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ, మొంథా తుఫాన్ వలన అధిక వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నగర పాలక సంస్థ అన్ని చర్యలు తీసుకుందని, నగర పాలక సంస్థలో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేశామన్నారు. మొంథా తుఫాన్ కారణంగా అధికవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడితే నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లకు 086372345103, 9849908391 ఫోన్ చేయాలన్నారు. ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ 24 గంటలు, రానున్న మూడు రోజులు ఉంటుందన్నారు. ఈ తుఫాన్ కారణంగా నగరంలో ఆస్తి మరియ ప్రాణ నష్టం జరగకుండా 57 డివిజన్లకు 57 మంది నోడల్ అధికారులను ఏర్పాటు చేశామని, వారు క్షేత్ర స్థాయి అధికారులను పర్యవేక్షణ చేస్తూ ఉంటారన్నారు. గుంటూరు నగరంలో 12 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించుట జరిగిందని, సదరు ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చర్యలు కూడా తీసుకున్నామన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో విధులు కేటాయించబడిన ఉద్యోగులు ప్రజల వద్ద నుండి వచ్చే పిర్యాదులను రిజిస్టర్ లో నమోదు చేసి, క్షేత్ర స్థాయి అధికారికి పంపి, పురోగతి పై ఫాలోఅప్ చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, మేనేజర్ బాలాజీ బాషా, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# విజ్ఞాన్ యూనివర్సిటీలోని ప్రోగ్రామ్స్‌కు ప్రతిష్ఠాత్మక అక్రిడిటేషన్

## మరో మైలురాయిని దాటిన విజ్ఞాన్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు జిల్లా లోని వడ్లమూడిలోగల విజ్ఞాన్ యూనివర్సిటీ మరో మైలురాయిని చేరుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యా సంస్థలకు జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలను నిర్ధారించే నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బీఏ) నుంచి విజ్ఞాన్ యూనివర్సిటీలో అర్హత కలిగిన అన్ని ప్రోగ్రామ్స్‌కు టైర్ 1 అక్రిడిటేషన్ లభించింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ మాట్లాడుతూ విజ్ఞాన్ యూనివర్సిటీ మొదటి నుంచి విద్యా నాణ్యత, పరిశోధనలో ప్రతిభ, సామాజిక బాధ్యత ఈ మూడు అంశాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. అర్హత కలిగిన అన్ని ప్రోగ్రామ్స్‌కు ఎన్‌బీఏ టైర్ 1 అక్రిడిటేషన్ పొందడం ద్వారా విజ్ఞాన్ విద్యా ప్రమాణాలకు, బోధనా నాణ్యతకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందన్నారు. ఇది మా విద్యార్థులు, అధ్యాపకులు, నిర్వాహకుల సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ఎన్‌బీఏ తనిఖీ బృందం 2025 ఆగస్టు 29 నుంచి మూడు రోజులపాటు విజ్ఞాన్ యూనివర్సిటీని సందర్శించిందని తెలిపారు. ఈ బృందం బోధనా విధానాలు, సిలబస్, టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్, ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్, విద్యార్థుల పరిశోధనా పేపర్లు, ల్యాబ్ సదుపాయాలు, పరిశోధన ప్రాజెక్టులు, ప్లేస్‌మెంట్ అవకాశాలు, విద్యార్థుల అచీవ్‌మెంట్స్, హాస్టల్ వసతి, క్రీడా కార్యకలాపాలు వంటి అంశాలను విస్తృతంగా పరిశీలించిందన్నారు. "ఈ అక్రిడిటేషన్ విజ్ఞాన్ యూనివర్సిటీని భారతదేశంలోని అత్యుత్తమ టెక్నికల్ ఇన్‌స్టిట్యూషన్‌ల సరసన నిలిపిందన్నారు. టైర్ 1 స్థాయి అంటే అంతర్జాతీయ ప్రమాణాలతో సమానమైన విద్యా నాణ్యత అని అర్థమన్నారు. విదేశాలలో ఉన్నత విద్యావకాశాలు కోరుకునే విద్యార్థులకు ఇది అదనపు ప్రయోజనంగా నిలుస్తుందన్నారు. ఎన్‌బీఏ టైర్ 1 సర్టిఫికేషన్ ఉన్న విద్యార్థుల డిగ్రీలు విదేశీ విశ్వవిద్యాలయాలు, బహుళజాతి కంపెనీలు గుర్తిస్తాయి" అని వివరించారు. ఈసారి టైర్ 1 అక్రిడిటేషన్ లభించిన ప్రోగ్రామ్‌లు బయోమెడికల్, బయో ఇన్ఫర్మాటిక్స్, సివిల్, కెమికల్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజినీరింగ్ ప్రోగ్రామ్‌లకు మూడు సంవత్సరాల పాటు అక్రిడిటేషన్ లభించిందన్నారు. ఇక ఇప్పటికే కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, బయోటెక్నాలజీ, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సులకు ఈ గుర్తింపు లభించిందన్నారు. దీంతో విజ్ఞాన్ యూనివర్సిటీకి మొత్తం 10 ఇంజినీరింగ్ ప్రోగ్రామ్‌లకు టైర్ 1 అక్రిడిటేషన్ లభించిందన్నారు. "ఎన్‌బీఏ అక్రిడిటేషన్ ఉండటం వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లో విజ్ఞాన్ యూనివర్సిటీకి ప్రాధాన్యత పెరుగుతుందని, అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఉన్నత స్థాయి పరిశోధన ప్రాజెక్టులు, గ్రాంట్లు పొందేందుకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. విద్యార్థుల కోసం కొత్తగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇండస్ట్రీ అకాడమియా లింకేజ్ ప్రోగ్రామ్‌లు ప్రారంభించేందుకు యూనివర్సిటీ సిద్ధమవుతోందని తెలిపారు. ఈ విజయంతో విజ్ఞాన్ యూనివర్సిటీ జాతీయ స్థాయిలోనే కాకుండా, అంతర్జాతీయ వేదికలపైనా తన విద్యా ప్రాభవాన్ని నిలబెట్టుకుందని, "విజ్ఞాన్ అంటే విద్యలో నాణ్యతకు ప్రతీక" అనే నినాదాన్ని మరోసారి సాక్షాత్కరించిందన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విజ్ఞాన్ యూనివర్సిటీ ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ గుర్తింపు మన ప్రయత్నాలను మరింత బలపరుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ అక్రిడిటేషన్లు సాధించడం మా తదుపరి లక్ష్యమన్నారు. అర్హత కలిగిన అన్ని ప్రోగ్రామ్‌లకు టైర్ 1 అక్రిడిటేషన్ పొందడం వలన విద్యార్థులకు అంతర్జాతీయ కంపెనీలలో ప్లేస్‌మెంట్లు, విదేశీ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యలో ప్రవేశాలు సులభం అవుతాయన్నారు. అలాగే ఫ్యాకల్టీ పరిశోధన, ఇన్నోవేషన్, స్టార్ట్ అప్ కల్చర్‌ను మరింతగా ప్రోత్సహిస్తామని తెలిపారు. అర్హత కలిగిన అన్ని ప్రోగ్రామ్‌లకు టైర్ 1 అక్రిడిటేషన్ సాధించడంలో కృషి చేసిన ఐక్యూఏసీ సిబ్బందిని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘనా కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.



# ఇండియాలోని ప్రతి జిల్లాలో ఒక స్ట్రోక్ యూనిట్ ఏర్పాటు చేయాలి - డాక్టర్ విజయ వెల్లడి

## డైమండ్ స్టేటస్ అవార్డు అందుకున్న డాక్టర్ విజయ




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ అధ్యక్షురాలు డా. పి. విజయ అక్టోబర్ 22 నుండి 24, వరకు స్పెయిన్లోని బార్సిలోనా నగరంలో జరిగిన 17వ వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్ లో పాల్గొన్నారు. వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాయింట్ సెషన్ లో డా.విజయ ఆహ్వానిత స్పీకర్గా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి జిల్లాలో ఒక స్ట్రోక్ యూనిట్ ఏర్పాటు - సవాళ్లు పరిష్కారాలు అనే అంశంపై ప్రసంగించారు..

**ఆమె తన ప్రసంగంలో ప్రధానంగా**

●భారతదేశంలో పెరుగుతున్న పక్షవాత భారం - అత్యవసర వైద్య సదుపాయాలను బలోపేతం చేయవలసిన తక్షణ అవసరం.

●పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉందన్నారు.

●జిల్లా స్థాయిలో స్ట్రోక్ యూనిట్లు అభివృద్ధి చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఎదురయ్యే అడ్డంకులు వాటి పరిష్కారాలను వివరించారు.

**అంతర్జాతీయ గౌరవం**

ఈ సదస్సు లో డా. విజయ కి వరుసగా ఐదవ సంవత్సరం కూడా **"డైమండ్ స్టేటస్ అవార్డు"** ను అందుకున్నారు. పక్షవాత రోగులకు ఉత్తమ చికిత్సలు అందించినందుకు గాను వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజషన్ ఏంజెల్స్ ఇనీషియేటివ్ ద్వారా ఈ అవార్డు లభించింది. ఈ అవార్డు ద్వారా భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో స్ట్రోక్ చికిత్సా నాణ్యతలో ముందంజలో ఉన్న దేశంగా మరోసారి రుజువైంది. వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్ లో జరిగిన ముఖ్యాంశాలను వివరించారు పక్షవాతం మొదలైన మొదట 4.5 గంటల లోపు రెండు ఔషధాల ఇచ్చినప్పుడు ప్రభావం సమానంగా ఉందని అధ్యయనాలు నిర్ధారించాయి. అదేవిధంగా ట్రైడెంట్ ట్రయల్: ఒక సారి బ్రెయిన్ హెమరేజ్ వచ్చిన వారికీ 3 రకాల బిపి మందులు తక్కువ మోతాదులలో ఇవ్వడం మూలంగా మళ్ళీ వచ్చే రిస్క్ చాలా వరకు తగ్గిందని రుజువు చేసారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత స్కానింగ్ టూల్స్ ద్వారా ఐ గుర్తింపులో ఖచ్చితత్వం మెరుగుపడింది. కాథెటర్ అబ్లేషన్ తర్వాత సెకండరీ స్ట్రోక్ నిరోధంలో మార్పులను పరిశీలించారు. ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశంలో ప్రపంచంలోని 100కిపైగా దేశాల నుండి 3,000 మందికి పైగా న్యూరాలజిస్టులు, స్ట్రోక్ నిపుణులు, పరిశోధకులు, పాలసీ మేకర్లు పాల్గొన్నారు.

# ఇ.కె.వై.సి ఇంకా పూర్తి కాలేదు

## కార్డులు త్వరగానే వినియోగ దారులకు అందజేస్తాం

### జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** ఇ.కె.వై.సి ప్రక్రియలో నమోదు చేయించుకోక పోవడం, తద్వారా వివరాలు నవీకరించక కార్డులు ఆగిపోయాయని, త్వరలోనే రేషన్ కార్డులు వినియోగదారులకు అందజేస్తామని జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ తెలిపారు. సోమవారం ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో జూన్ 30 నాటికీ మొత్తం రేషన్ కార్డులు 5,80,331 ఉన్నాయన్నారు. కొత్త రేషన్ కార్డులకు మొత్తం 12,042 దరఖాస్తులు నమోదు కాగా, వాటిలో 8,027 దరఖాస్తులును గ్రామ పరిధిలో గ్రామ రెవిన్యూ అధికారి విచారణ చేసిన అనంతరం తహసీల్దార్లు అర్హులుగా గుర్తించారని చెప్పారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న రేషన్ కార్డులు 5,89,531 కాగా, కొత్తగా మంజూరు చేసిన 8,027 కార్డులు వెరసి 5,97,558 కార్డులుకు పౌరసరఫరాల శాఖ 5,85,615 స్మార్ట్ రైస్ కార్డులు ముద్రించి పంపిణీకి నిమిత్తం సంబంధిత తహసీల్దారు కార్యాలయానికి పంపించడం జరిగిందని చెప్పారు. వాడుకలో ఉన్న కార్డులో స్మార్ట్ రైస్ కార్డులుగా మార్చిన సమయంలో 11,963 కార్డులు ఇ.కె.వై.సి తదితర కొన్ని సాంకేతిక కారణాలు ఆగాయనీ వివరించారు. ఇ.కె.వై.సి పూర్తి చేసుకుని, అర్హులుగా ఉన్న వారికి కార్డులు మరలా ముద్రించడం జరుగుతుందని అన్నారు. మొత్తము 5,85,615 స్మార్ట్ రైస్ కార్డులకు గాను ఇప్పటి వరకు సచివాలయాలు, రేషన్ డీలర్ల ద్వారా 5,25,968 కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. ఇంకా 59,647 కార్డులు సచివాలయం సిబ్బంది వద్ద ఉన్నాయని, కార్డుదారులు నిర్దేశించిన సచివాలయం పరిధిలో నివసించనందున పంపిణీ చేయడం సాధ్యపడలేదని, కొంత మంది మరణించి ఉన్నందున పంపిణీ జరిగి ఉండలేదని చెప్పారు. లభ్యంగా ఉన్న ఫోన్ నెంబర్ల ద్వారా మిగిలిపోయిన కార్డుదారులకు సమాచారం ఇచ్చి కార్డులు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.

# గౌతమ్ రెడ్డి దంపతులను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు..!



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పెద్ద కుమారుడు గౌతమ్ రెడ్డి, కోడలు తేజస్విని రెడ్డిలను ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. సోమవారం స్థానిక టీటీడీ కళ్యాణ మండపం ఎదురుగా ఉన్న సువిశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, నవ దంపతులకు పుష్పగుచ్చాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అశేషంగా తరలివచ్చిన శ్రేణుల జన సంద్రోహానికి అభివాదం చేసిన చంద్రబాబు, ఎమ్మెల్యే జూలకంటి దంపతులకు ఆశీసులు అందజేశారు.

# శివయ్యను దర్శించుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని లోని శివాలయంలో కార్తీకమాసం మొదటి సోమవా రం సందర్భంగా భక్తులు కిటకిటలాడారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి వి. సుజాత ఆల యాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం న్యాయమూ ర్తి సుజాతకు ఆలయ ఏసీ గోగినేని లీలా కుమార్, అర్చకులు సాదర స్వాగతం పలికారు. ఆలయ విశిష్టతను అర్చకులు న్యాయమూర్తికి వివరించారు.

# పునరావాస కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**ప్రత్తిపాడు మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు మండలం లోని కోయవారిపాలెం, ప్రత్తిపాడు పునరావాస కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అషుతోషి వాత్సవ పరిశీలించారు. సోమవారం ప్రత్తిపాడు వచ్చిన జాయింట్ కలెక్టర్ వాత్సవ అధికారులకు పలు సూచనలు చేశారు. లోతట్టు ప్రాంతాలు ల్లో నీరు నిలువకుండా, కాలువలు పరిశీలించి పూడిక తీయించి చర్యలు చేపట్టాలని, రైతులు పొలాలు నష్టపోకుండా ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. అధికారులు అందరూ అప్రమత్తం గా ఉండాలని సూచించారు. తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ శివపార్వతి, ఏవో సుగుణ బేగం, ఆర్ ఐ దినకర్, వి ఆర్ వో లు రఫీ, ప్రసన్న, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి కిడ్నాప్...

## గంటల వ్యవధిలో ఛేదించిన పోలీసులు



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** బాలుడి కిడ్నాప్ ను పాత గుంటూరు పోలీసులు గంటల వ్యవధిలో ఛేదించారు. బాలుడి ఆచూకీ కనిపెట్టి తల్లిదండ్రులకు అప్పగించారు. పాత గుంటూరు పోలీస్ స్టేషన్లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ సంఘటన వివరాలను వెల్లడించారు. పోలీసులు కథనం ప్రకారం ఫిర్యాది వదిన మేనత్త కూతురు పటాన్ షకీలా తనకున్న అప్పులు తీర్చుకొనేందుకు బాబు ని కిడ్నాప్ చేసి రూ. 6 లక్షలు ఇస్తే వదిలేస్తానని డిమాండ్ చేసిందని లేదంటే



చంపేస్తానని బెదిరించిందని తెలిపారు. పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్ టి సి కాలనీకి చెందిన షేక్ సాహిదుల్ల తన మూడేళ్ల బాబు కనిపించడం లేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు వెంటనే సీఐ వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో బాలుడి అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముమ్మర గాలింపు చేపట్టారు. బాబుని కిడ్నాప్ చేసిన వారిని గుంటూరు బస్టాండ్ వద్ద అరెస్ట్ చేసి ఆమె వద్ద నుండి బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. నిందితురాలైన షకీలాని కోర్టుకు హాజరు పరిచినట్లు చెప్పారు. బాలుడి కిడ్నప్ కేసు ఛేదించిన పాత గుంటూరు సిఐ కె.వెంకట ప్రసాదు, ఎస్ఐ యన్.సి. ప్రసాద్ సిబ్బంది హెడ్ స్టేబుల్ నూరుద్దీన్, రాజశేఖర్ లను డీఎస్పీ అజీజ్ అభినందించినారు.

# ప్రైవేట్ ట్రావెల్ బస్సును సీజ్ చేసిన బ్రేక్ ఇన్స్పెక్టర్ : శేషురెడ్డి




**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల పట్టణం మీదుగా వెళ్లే అన్ని రకాల ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను ప్రతిరోజు ఆర్టీవో శేషురెడ్డి విస్తృతమైన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో భాగంగా మాచర్ల మీదుగా వెళుతున్న ఎస్ వి బి టి ట్రావెల్ బస్సు యొక్క పత్రాలు తనిఖీ చేశారు. అందులో డ్రైవర్ కి హెవీ లైసెన్స్ లేనందున బస్సును సీజ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆర్టీవో శేషురెడ్డి మాట్లాడుతూ ఏ వాహనాల కైనా వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఆటోలు నడిపేవారు పరిమితికి మించి ఆటోలో ఎక్కించరాదని అన్నారు. నిబంధనల ను అతిక్రమించిన వారి వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

# కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించండి




**తెనాలి, మేజర్ న్యూస్ :** కొల్లిపర మండలం కొల్లిపర గుదిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సిపిఎం తెనాలి రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. గత నెల రోజుల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకువస్తున్నామని అన్నారు. గుదిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీలో అంతర్గత రహదారులు లేకపోవడం వర్షాకాలంలో బురదతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని పేర్కొన్నారు. సైడ్ కాలువలు నిర్మాణం లేకపోవడం వలన ఎండలోని వాడుకున్న నీరు మొత్తం రోడ్ల మీదకు వచ్చి మురుగునీరు దోమల తో అల్లాడుతున్నామని ఆ ప్రాంత వాసులు తెలిపారు. కనీసం దోమలమందైన పిచికారీ చేయించలేదని ఆయన పేర్కొన్నారు. అధికారులు స్పందించి సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇండ్ల లో వాడుకునే నీరు మొత్తం రోడ్ల మీదకు రావడం వల్ల వర్షాకాలంలో బురదతో దోమలతో అవస్థలు పడుతున్నారు. కార్యక్రమం లో సయ్యద్ రెహానా తిరుపతమ్మ దుర్గ భవాని వెంకటసుబ్బయ్య గోపాలకృష్ణ వెంకటేశ్వరమ్మ శ్రీలత వెంకటేష్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ తాకిడికి రెండు రోజులు సెలవులు

## ప్రకటించిన దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డ్

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దూసుకొస్తున్న తుఫాన్ తాకిడికి దుగ్గిరాల పసుపు కు పేరుగాంచిన దుగ్గిరాల పసుపు మార్కెట్ యార్డ్ కు రెండు రోజులు సెలవులు ప్రకటించారు. మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి, సెక్రెటరీ జె వి సుబ్బారావు తెలిపారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రస్తుతం యార్డులో 2000 బస్తాలు నిల్వ ఉందని వర్షం నకు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కురుస్తున్న వర్షాల వలన రెండు రోజులు సెలవులు ప్రకటించామని, రైతులు తుఫాన్ తాకిడి నేపథ్యంలో గమనించాలని కోరారు. మండల గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఇబ్బందులు కలిగిన యార్డు సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మేలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి జే.వి.సుబ్బారావు పాల్గొన్నారు.

## శతమానం భవతి గౌతమ్ రెడ్డి, తేజస్విని ..!

### తరలివచ్చిన అతిరథ మహారథులు.!



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పెద్ద కుమారుడు గౌతమ్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. సోమవారం స్థానిక టీడీడీ కళ్యాణ మండపం ఎదురుగా ఎంతో ఘనంగా నిర్వహించిన భారీ వేదికపై నూతన వధువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం పెద్ద సంఖ్యలో విఐపీలు తరలివచ్చారు. ఉదయం నుంచి మొదలైన ఈ వేడుకల్లో సాయంత్రం 6 గంటలకు వరకు ఆ రద్దీ అలానే కొనసాగింది. పెద్ద ఎత్తున తరలివస్తున్న వివిఐపీ, విఐపీ, జిల్లా స్థాయి అధికారులకు, నియోజకవర్గ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే జూలకంటి దంపతులు సాధరంగా ఆహ్వానం పలికారు. స్వయంగా వేదికపై తొడ్కొని పోయి తనయుడు గౌతమ్ రెడ్డి, కోడలు తేజస్విని రెడ్డి లను పరిచయం చేశారు. ఈ వేడుకల్లో నవ దంపతులకు ఆశీస్సులు అందించిన వారిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోపాటు ఏపీ ఆర్ అండ్ బీ శాఖ మాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్పీ కృష్ణారావు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి చిరుమామిళ్ల మధు, పల్నాడు జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు ఉన్నారు.

## హత్య రాజకీయాలను కట్టడి చేయాలి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు బీజేపీ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను సోమవారం ముప్పారం క్యాంప్ ఆఫీసులో కలిశారు. ఈ సమావేశంలో నరసరావుపేట లో ప్రముఖ పారిశ్రామికవేత్త బత్తిని నాగేశ్వరావు పై అక్రమ కేసులు, మరియు ఇటీవల కాటికాపరి ఎఫ్రాన్ హత్య కేసు వివరా లు మంత్రికి తెలియజేశారు. నరసారావుపేట నియోజకవర్గంలో వైసిపీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఆరోపించారు. ఇటీవల జరిగిన కాటికాపరి ఎఫ్రాన్ హత్య కేసు వెనుక గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాత్ర ఉందని, ఈ కేసు లో సూత్రధారులు మరియు పాత్రధారులను చట్టపరంగా శిక్షించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అలాగే, నరసరావుపేట ప్రముఖ పారిశ్రామికవేత్త బత్తిని నాగేశ్వరావుపై అక్రమ కేసులు పెట్టి వేధించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చదలవాడ అరవింద్ బాబు వద్ద ఎమ్మెల్యే, సీనియర్ టీడీపీ నాయకుడు పోతుల శంకర్, బీజేపీ నాయకుడు రంగిశెట్టి రామకృష్ణ, బీజేపీ-జనసేన నాయకులు బత్తిని నాగేశ్వరావు కుమారులు గాడిపర్తి రమేష్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ రాష్ట్ర డీజీపీ పల్నా డు జిల్లా ఎస్పీలతో చర్చించి, కేసులపై త్వరిత చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## విజ్ఞాన్ నిరుల అధ్యాపకునికి డాక్టరేట్




**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజనీరింగ్ కళాశాల లోని సి ఎస్ సి విభాగం లోసహాయకాచార్యుడు గా విధులు నిర్వహిస్తున్న కె.చైతన్య కు చెన్నైలోని వెల్‌టెక్ రంగరాజన్ డా.సగుంతల ఆర్అండ్‌డీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ లభించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాధిక సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. **"ఎన్హెన్సెడ్ క్వాలిటీ ఆఫ్ సర్వీస్ మెకానిజం ఇన్ వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్స్ ఫర్ సెక్యూర్ డేటా ట్రాన్స్మిషన్"** అనే అంశం పై డా.జి.ధనబలన్ పర్యవేక్షణలో చైతన్య పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈ సంధర్భంగా డాక్ట ర్ చైతన్య కి విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షులు డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షు లు లావు శ్రీకృష్ణ దేవరాయలు, మరియు సి ఎస్ ఈ విభాగాధిపతి డాక్టర్ వి ఎన్ లక్ష్మణ్ నారాయణ, ఇతర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి



**గుంటూరు మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రస్థాయిలో ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యం లో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. శిధిలావస్థలో ఉన్న భవ నాలు, ఇళ్లల్లోని వ్యక్తులను, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతా లకు తరలించాలనీ, జిల్లా, అన్ని మండ లాలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని, నదులు వాగులోకి ప్రజలు వెళ్లకు ఒడా చూడాలనీ, తీవ్రగాలులు సమయంలో ప్రజలు ఇంటినుండి బయటకు రావద్దు అని, తుఫాను తీవ్రత తగ్గేవరకూ అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు, ప్రధానకార్యస్థానంలోనే ఉండాలి ఆమె సూచించా రు. తుఫాన్ తీవ్రతపై ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్, ఫైర్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించా రు. రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ సిబ్బంది కూలిన చెట్లను తొలగించడాని కి ట్రీ కట్టర్లు డీజిల్ నిల్వలు సిద్ధం చేసుకుని, తక్షణ స్పందనకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. మానవ పశు ప్రాణనష్టం ఏదీ జరగకూడదని నిర్దేశించా రు. రైతులు పొలాల్లో నీరు నిలవకుండా చూసుకుని, పంట నష్టం తగ్గించాలి అన్నారు. అత్యవసర మందులు సిద్ధం చేసుకోవాలని, వర్షాల తర్వాత పారిశుద్ధ్యం సవాలుగా మారుతుందని, వ్యాధులు ప్రబలకుండా చూడటానికి సిబ్బంది ని సంసిద్ధం చేయాలని కోరారు. 24/7 కంట్రోల్ రూమ్ పని చేయాలని ఆదేశించారు. రాబోయే మూడు రోజులు ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, సెల్ ఫోన్ ఆపరేటర్లు విద్యుత్ సరఫరా వ్యవస్థ సహా అన్ని కీలక వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని, అధికారుల సూచనలను తప్పక పాటించాలని కోరారు. నదులు, నీటి ప్రవాహాల్లోకి దిగవద్దని కోరారు. వంతెనలు, కాజ్‌వేలపై నీరు ప్రవహిస్తున్నప్పుడు వాటిపైనుంచి వెళ్లేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. జిల్లా, డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిల్లో కంట్రోల్ రూములను ఏర్పాటు చేశామన్నారు. సచివాలయాల్లో కూడా సిబ్బందిని అందుబాటులో ఉండాలన్నారు. చెట్లు కూలినా, రహదారులు దెబ్బతిన్నా వాటిని వెంటవెంటనే పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ప్రసవ సమయానికి దగ్గరగా ఉన్న గర్భిణీలను దగ్గరలోని పిహెచ్సి లకు తరలించాలని, అదేవిధంగా లోతట్టు ప్రాంతాలలోని గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులు, చిన్న పిల్లలు, వయోవృద్ధులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్న కల్వర్టులు, కాజ్ వే లు, వాగులను ప్రజలు దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి, సిబ్బందిని నియమించాలన్నారు. విద్యుత్ ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తూఫాన్ అనంతరం వరద నీరు పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యం త్రాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో వరద తుఫాన్ ప్రమాదం ముగిసే వరకు అధికారులు, సిబ్బందికి ఎటువంటి సెలవలు మంజూరు చేయడం జరగదని, సెలవులో ఉన్నవారికి సెలవు రద్దు చేయడం జరిగిందని, వారు వెంటనే విధులకు హాజరు కావాలన్నారు.

## సురక్షితంగా గమ్యం చేరాలనేదే మా ప్రధాన లక్ష్యం - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్





**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానం చేరాలనేదే తమ లక్ష్యమని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. గుంటూరు జిల్లాలోనీ అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులకు అవగాహన కల్పించేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినారు. ట్రాఫిక్ నిబంధనలు(మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ, లైసెన్సు, ఇన్సూరెన్స్, హెల్మెట్, నంబర్ ప్లేట్ మొదలగునవి లేకుండా ఉంటూ) ఉల్లంఘిస్తున్న వాహనదారుల నుండి జిల్లా వ్యాప్తంగా 805 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒక్క గుంటూరు నగరానికి చెందినవి 313 వాహనాలు ఉండటం గమనార్హం. సోమవారం గుంటూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన **"ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై అవగాహన సదస్సు"** అనే కార్యక్రమంలో పాల్గొని వాహనదారులకు, వారు తల్లిదండ్రులకు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనల గురించి పలు ఆదేశాలు, సూచనలు, హెచ్చరికలు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జారీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారత దేశంలో ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల వల్ల సుమారు రెండు లక్షల మంది మరణిస్తున్నారని, ఎంతోమంది గాయాల పాలవుతున్నారని సర్వేలు వెల్లడిస్తున్నాయి. కేవలం రోడ్డు భద్రతా నియమాలు తెలుసుకోకపోవడం, ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం వల్లనే ఈ ప్రమాదాలు జరుగుతాయ ని అంచనాలు చెబుతున్నాయి. అందువలన రోడ్డు ప్రమాదాలను నివారించే లక్ష్యంతో రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను గురించి అందరికీ అవగాహన కల్పించాలని రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వాహన డ్రైవ్ నిర్వహించి, మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, లైసెన్సు, ఇన్సూరెన్స్, హెల్మెట్, నంబర్ ప్లేట్ మొదలగునవి లేకుండా నడిపే వాహనాలు స్వాధీన పరచుకుని, వారందరికీ కౌన్సెలింగ్ నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ రోజు ఇక్కడకు పిలిపించడం జరిగింది. అంతే తప్ప ఎవరిని ఇబ్బంది పెట్టడం, జరిమానాలు విధించడం మా ఉద్దేశం కాదు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరే విధంగా చూడడమే మా ప్రధాన ఉద్దేశం.

**గుంటూరు జిల్లా వ్యాప్తంగా స్వాధీనం చేసుకున్న మొత్తం వాహనాలు :**


805. వాటిల్లో మైనర్ డ్రైవింగ్ - 141, ర్యాష్ డ్రైవింగ్/బైక్ రేసింగ్ - 98, ట్రిపుల్ రైడింగ్ - 218, నంబర్ ప్లేట్ లేనివి - 115, హెల్మెట్, లైసెన్స్, సరైన పత్రాలు లేనివి - 230 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. మోటార్ వాహనాలను నడిపేవారు చట్ట ప్రకారం తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి. లైసెన్స్ ఉండడం వల్ల ఇన్సూరెన్స్ కూడా అర్హత ఉంటుందనీ గ్రహించాలి. కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పి శ్రీనివా సరావు, వెస్ట్ డిఎస్పి అరవింద్, ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్, ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస, ట్రాఫిక్ సీఐలు అశోక్, సింగయ్య, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, లాలాపేట సీఐ శివ ప్రసాద్, నగరంపాలెం సిఐ కిషోర్ కుమార్, అర్.ఐ లు సురేష్, శ్రీహరి రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తుఫాన్ సహాయక కేంద్రాలు : ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** ముందా తుఫాన్ నేపథ్యంలో గుంటూరు జిల్లా వ్యాప్తం గా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు గుంటూ రు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రమాదకర వంతెనలు, బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నాం. ప్రధాన రహదారులు, రోడ్లపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అత్యవసర స్పందన బృందాలను నియమించాం. ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప గృహాల నుండి బయటకు రాకుండా పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం జిల్లా స్థాయిలో, అలాగే ప్రతి పోలీస్ సబ్‌డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రతి కంట్రోల్ రూమ్‌కు డిఎస్పీ స్థాయి అధికారి నోడల్ అధికారిగా నియమించబడి, వారి పర్యవేక్షణలో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది నిరంతర విధుల్లో ఉంటారు. పోలీస్ సబ్‌డివిజన్‌ల వారీగా కంట్రోల్ రూమ్ నంబర్లు: ఈస్ట్ సబ్‌డివిజన్ - 0863-2223353, వెస్ట్ సబ్‌డివిజన్ - 0863-2241152 / 0863-2259301, నార్త్ సబ్‌డివిజన్ - 08645-237099, సౌత్ సబ్‌డివిజన్ - 0863-2320136, తెనాలి సబ్‌డివిజన్ - 08644-255829, తుళ్లూరు సబ్‌డివిజన్ - 08645-243265 గా ఎస్పీ తెలిపారు. కంట్రోల్ రూమ్‌లు నిరంతర (24/7) పద్ధతిలో పనిచేస్తాయి. తుఫాన్ పరిస్థితుల పర్యవేక్షణ, డేటా సేకరణ, నిర్ణయాలు, కమ్యూనికేషన్ వంటి అంశాల కోసం ప్రత్యేక షిఫ్టులు ఏర్పాటు చేయాలి. నోడల్ అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. విద్యుత్, కమ్యూనికేషన్ సదుపాయాలు (ఫోన్, రేడియో, ఇంటర్నెట్) నిరంతరంగా పనిచేసేలా చూడాలి. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) నుండి అందే తాజా హెచ్చరికలను నిరంతరం మానిటర్ చేయాలని ఎస్పీ సూచించారు.

## ఆస్తి, ప్రాణనష్టందరకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే నజీర్





**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో రానున్న 3 రోజుల్లో తీవ్ర గాలులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నగరంలో ఆస్తి మరియు ప్రాణ నష్టం జరగకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి చర్యలు తీసుకోవాలని, తూర్పు ఎమ్మెల్యే నజీర్, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో మొంథా తుఫాన్ వలన ఇబ్బందులు కలగకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ కార్యదర్శులతో నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ, మొంథా తుఫాన్ నేపధ్యంలో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 72 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటిలో 29 తూర్పు నియోజకవర్గంలో ఉన్నాయన్నారు. తూర్పు నియోజకవర్గంలోని కేంద్రాల్లో షుమారు 10వేల మంది వరకు వసతి కల్పించడానికి వీలుందన్నారు. ఇప్పటికే వార్డ్ ల వారీగా నోడల్ అధికారులను అప్రమత్తం చేశామని, అధికారులు, సచివాలయ కార్యదర్శులకు సెలవులు రద్దు చేశామని తెలిపారు. పునరావాస కేంద్రాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలకు తీసుకురావడంలో స్థానిక కార్పొరేటర్లు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఎక్కడ సమస్య తలెత్తినా తక్షణం జిఎంసి కమాండ్ కంట్రోల్ రూమ్ కి సమాచారం అందించాలని సూచించారు. శాసన సభ్యులు నసీర్ మాట్లాడుతూ తుఫాన్ ని ఎదుర్కోవడానికి కమిషనర్ నేతృత్వంలో రూపొందించిన యాక్షన్ ప్లాన్ ప్రణాళికాబద్ధంగా ఉందని, సదరు ప్లాన్ మేరకు క్షేత్ర స్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. పునరావాస కేంద్రాల్లో సమగ్ర మౌలిక వసతులు, ఆహారం, త్రాగునీరు అందించడం, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తూర్పు నియోజకవర్గంలో ప్రస్తుతం లోతట్టు ప్రాంతాలు గుర్తించిన వాటితోపాటు గత అనుభవాల దృష్ట్యా మరికొన్ని ప్రాంతాలపై కూడా శ్రద్ధ చూపాలని, వాటిని కూడా లిస్టు లో చేర్చాలన్నారు. విద్యుత్, ఇతర శాఖల అధికారులు కూడా 3 రోజులు అప్రమత్తంగా ఉండాలని, జిఎంసి అధికారులు పారిశుద్యం, పూడికతీత, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు భాధ్యతగా ఉండాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, గుంటూరు తూర్పు తహశీల్దార్ సుభాని, కార్పోరేటర్లు,అధికాలరు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మొంథా తుఫానుకు ముందస్తు చర్యలు

### డివిజన్లో విస్తృతంగా పర్యటించి లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఆర్డీఓ రమణ కాంత్ రెడ్డి




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను దృష్ట్యా సత్తెనపల్లి రెవిన్యూ డివిజన్ అధికారి రమణ కాంత్ రెడ్డి డివిజన్లో విస్తృతంగా పర్యటించారు. సోమవారం సత్తెనపల్లి పట్టణం, మండలం రాజుపాలెం పెద్దకూరపాడు క్రోసూరుకో మండలాల పరిధిలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. లో లెవల్ చప్టాల వద్ద పూడుక పోయి నీటి ప్రవాహం తక్కువగా ఉన్నటువంటి చట్టాలను పరిశీలించి చప్టా లలొ ఉన్నటువంటి తూటాకు కొబ్బరి బోండాలు వేస్ట్ పూడిక లను జెసిబి ద్వారా తోలగించారు. అధికారులకు ఒక సూచనలు చేయడమైనది ఇందు వెంట సత్తెనపల్లి తహసిల్దార్ చక్రవర్తి, రెవిన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామములోని దొడ్లేరు నుండి హస్సనాబాద్ రోడ్డు వద్ద గల గద్దలవాగు నందు పుడిక తీయించారు. తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పరిశీలన చేసినారు. రాజుపాలెం మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉన్నందున ముందుస్తూ చర్యలలో భాగంగా మండలంలోని బలిజేపల్లి, ఉప్పలపాడు గ్రామాల్లోని వాగులను పరిశీలించారు. ఆయనతోపాటు ఆయా మండలాల్లో పర్యటించినప్పుడు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.



## ప్రమాదమని భావిస్తే... పునరావాసాలకు తరలించండి

### బయటకు రావద్దు.. చెట్లు కింద ఉండవద్దు..



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ఊహిస్తే.. అచ్చట నుండి తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించండి అంటూ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్అ న్సారియా అధికారులను ఆదేశించారు. మొంథా తుఫాన్ దృష్ట్యా సోమవారం సాయంత్రం అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. మొంథా తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్నాయని, ఈ తరుణంలో ఎటువంటి సంఘటనలకు తావులేకుండా పునరావాస కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని అన్నారు. మంగళగిరి కొత్తపేట, కొలకలూరు బకింగ్ హాం కాలువ వద్ద, ఆత్మకూరు వద్ద కొంత మంది నివాసాలు ఉన్నారని వారిని పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందని, అదేవిధంగా ఎక్కడ ఉన్నా తక్షణ చర్యలు తీసుకుని మంగళ వారం ఉదయం నాటికి తరలించాలని ఆదేశించారు. పూరి గుడిసెలు, తాత్కాలిక గుడారాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండరాదని స్పష్టం చేశారు. తుఫాన్ తీవ్రత మంగళవారం ఉదయం నుంచి ఎక్కువ కానుందని చెప్పారు. ప్రజలు తుఫాను దృష్ట్యా ఇంటి వద్దనే ఉండాలని పిలుపునిచ్చారు. మూడు రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు. గాలి వేగం ఎక్కువగా ఉంటుందని, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలు చెట్ల కింద, నీటి వనరులు వద్ద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని సూచించారు. తుఫానుకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 0863 2234014 ఏర్పాటు చేశామని దీంతోపాటు డివిజన్, మండల స్థాయిలోనూ కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని చెప్పారు. తుఫానుకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు తెలియజేయవచ్చని, అలాగే సమాచారాన్ని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు, క్షేత్ర స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం, పశువుల ప్రాణ నష్టం జరగరాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని చెప్పారు.

## ఆసుపత్రులకు 787 మంది గర్భిణిల తరలింపు

### పునరావాస కేంద్రంలో వైద్య శిబిరాలు

**మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

'మొంథా' తుపాన్ ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యల్లో భాగంగా ప్రసవ తేదీకి వారం రోజుల వ్యవధి కలిగిన సుమారు 787 మంది గర్భిణిలను సమీప ఆసుపత్రులకు తరలించినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎ.ఎన్.ఎం.ల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం.. ప్రసవ సమయానికి దగ్గర్లో ఉన్న గర్భిణిలను సామాజిక, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రులకు స్థానిక అధికారులు పంపిస్తున్నారని చెప్పారు. హైరిస్కులో ఉన్న గర్భిణిల విషయంలో వైద్యులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. కృష్ణా జిల్లాలో 240, ఏలూరు జిల్లాలో 171, కోనసీమ జిల్లాలో 150, తూర్పు గోదావరి జిల్లాలో 142 మంది గర్భిణిలను ఇప్పటివరకు తరలించినట్లు తెలిపారు. అలాగే ఇతర జిల్లాల్లో కూడా ఇదేవిధంగా గర్భిణిలను తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

తుపాన్ ప్రభావిత 17 జిల్లాల్లో ఈ చర్యలు కొనసాగుతున్నాయని సోమవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

**పీహెచ్ సి వైద్యుల నేతృత్వంలో వైద్య శిబిరాలు**

తుపాన్ ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని 17 జిల్లాల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన షెల్టర్ల (పునరావాస కేంద్రాలు)లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి వైద్య శిబిరంలో ఓ పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్, ఎ.ఎన్.ఎం., ఆశా వర్కర్ ను నియమించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 551 షెల్టర్లను ప్రభుత్వం ఏర్పాటుచేసిందని చెప్పారు. ఉప ఆరోగ్య కేంద్రాల్లో సీహెచ్ ఓ లు అందుబాటులో ఉన్నారని తెలిపారు.

**నిశితంగా హాజరు పరిశీలన**

తుపాన్ సహాయక విధుల్లో పాల్గొనే వారి హాజరును నిశితంగా పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ స్పష్టంచేశారు. జిల్లాలకు పంపిన ప్రామాణిక విధి విధానాలు (స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్స్)కు అనుగుణంగా అధికారులు, వైద్యులు, సిబ్బంది వ్యవహరించాలని స్పష్టంచేశారు. సోమవారం సాయంత్రం అన్ని ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులతో... కార్యదర్శితోపాటు ఇంఛార్జి ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ నీలకంఠారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలను కలుసుకున్న జెసి

### మొంథా తుఫాన్ సహాయక చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం



సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా ముంపుకు గురి అగు లోతట్టు ప్రాంతాలలో సోమవారం జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ జిల్లా, మండల అధికారులతో కలిసి పర్యటించారు. ముఖ్యంగా పెదకాకాని, తాడికొండ, ప్రత్తిపాడు, పెదనందిపాడు మండలముల ను సందర్శించి, అక్కడ నివసించే ప్రజలను కలిసి స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన రిలీఫ్ క్యాంపు నందు సురక్షితంగా ఉండాలని వారికి సూచించారు. అలానే రిలీఫ్ క్యాంపులలో ఉండే ప్రజలకు తగు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, వారు ఉండేటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. తదుపరి సంబంధిత మండలాల్లో వరద ఉధృతికి పొంగేటువంటి వాగులను సందర్శించి అక్కడ 24/7 డ్యూటీ లను వేసి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయవలెనని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రిలీఫ్ క్యాంపుల వద్ద ప్రజలకు సరిపడా నీరు, బోజన సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేశారు. సదరు ప్రర్యటనలో జిల్లా సంయుక్త కలెక్టర్ వారితోపాటు సంబంధిత తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు హాజరైనారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలసిన ఎస్సైలు



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందల్ ని ఇటీవల పదోన్నతి పొందిన ఎస్సైలు మర్యాద పూర్వకంగా కలసినారు. వీవీ రమణా రెడ్డి, బీవీ సుధాకర్, ఎన్ మురళీ కృష్ణ లు ఎస్పీని కలిసిన వారిలో ఉన్నారు. ముగ్గురు ఎస్సైలు 1992 సంవత్సరంలో ప్రకాశం జిల్లా పోలీస్ విభాగంలో కానిస్టేబుళ్లుగా అడుగుపెట్టి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్సైలుగా పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ ఎస్సైలుగా ఉద్యోగోన్నతి పొంది, గుంటూరు జిల్లాకు కేటాయింపబడటం జరిగింది. వారికి త్వరలో పోలీస్ స్టేషన్ లు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇస్తామని ఎస్పీ తెలిపారు.